ఆంధ్రజ్యోతి
andhrajyothy.com గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.1 : కనిష్ఠం 19.2

నిజామాబాద్
జిల్లా వార్తలు
5
శుక్రవారం 17 జనవరి 2025

నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ'

సుభాష్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు శుక్రవారం డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని నిజామాబాద్ రీజియన్ అధికారి జోత్స్న తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి 5 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీజినల్ సమస్యల కోసం 9959226011, ఆర్మూర్ - 9959226019, బోధన్-9959226001, నిజామాబాద్ 1-9959226016, నిజామాబాద్ డిపో2-9959226017, కామారెడ్డి-9959226018, బాన్సువాడ-9959226020 నెంబర్లను సంప్రదించాలని సంస్థ ఆర్ఎం కోరారు.



ఎంపీకి ధన్యవాదాలు తెలుపుతూ నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

పసుపు బోర్డు ఏర్పాటుతో రైతుల హర్షం

- ఎంపీ అర్వింద్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన పసుపు రైతులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడంపై పసుపు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనేక ఏళ్లుగా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుకు రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు అనేక ఉద్యమాలు చేసిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడంపై పసుపు రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నగరంలో పలు ప్రాంతాల్లో పసుపు బోర్డు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ అర్వింద్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు పసుపు బోర్డు ఎక్కడ ? అంటూ ప్రతిపక్ష పార్టీలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎక్కడైతే ఆ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారో ఆ ప్రాంతాల్లో 68 ఏళ్ల ఓ పసుపు రైతు.. ఎంపీ అర్వింద్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది.



రోగులతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగుపరుస్తాం

- జిల్లా కేంద్ర ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ శ్రీనివాస్
- రోగుల పరిస్థితిపై ఆరా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడిన వైద్యాధికారి

7



- అధికారి, సిబ్బంది మధ్య కుదరని సఖ్యత
- కదలని ఫైళ్లు, పరిష్కారానికి నోచుకోని సమస్యలు
- ఇప్పటివరకు పూర్తికాని పదో తరగతి సిలబస్
- మరో రెండు నెలల్లో పదో తరగతి వార్షిక పరీక్షలు
- పర్యవేక్షణ లేక కుంటుపడుతున్న విద్యావ్యవస్థ
- ఏటా పడిపోతున్న 'పది' ఉత్తీర్ణత శాతం
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

జిల్లా విద్యాశాఖలో..

గందరగోళం!

నిజామాబాద్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మరో రెండు నెలల్లో పదో తరగతి వార్షిక పరీక్షలు ఉండగా జిల్లా విద్యాశాఖలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. నూతన విద్యాశాఖ అధికారిగా గత నవంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన అశోక్‌కు కార్యాలయ సిబ్బందికి మధ్య సఖ్యత లేనట్లు తెలుస్తోంది. విద్యాశాఖలో ఫైళ్ల విషయంలో కదలిక లేకపోవడం ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. డైట్ కళాశాలలో సీనియర్ అధ్యాపకుడిగా పనిచేసిన అశోక్‌కు అకాడమిక్ పరంగా అవగాహన ఉన్నప్పటికీ అడ్మినిస్ట్రేషన్ విషయంలో ఇంకా సరైన అవగాహన లేకపోవడంపై కార్యాలయంలో ఫైళ్లు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతీ ఫైలును సుదీర్ఘంగా పరిశీలిస్తూ ఆయన సంతకాలు చేస్తుండటంతో వందలాది సంఖ్యలో ఫైళ్లు పెండింగ్‌లో ఉంటు న్నాయి. ఇటీవల విద్యాశాఖ కార్యాలయ ఏడీ నాగజ్యోతిపై కార్యాలయ సిబ్బంది ఫిర్యాదు చేయడంతో వారి మధ్య సఖ్యత చేసేందుకు స్వయంగా జిల్లా విద్యా శాఖ అధికారి కలగజేసుకొని సమస్యను పరిష్క రించినప్పటికీ ఇంకా ఆ వివాదం కొనసాగుతూనే ఉంది. విద్యాశాఖ ఏడీ నాగజ్యోతి సైతం ఫైళ్లను తిప్పి పంపడంపై కార్యాలయ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సొంత కార్యాలయ సిబ్బంది ఫైళ్లను సైతం ఆమె తిప్పి పంపగా ఈ విషయంలో కార్యాలయ సిబ్బంది డీఈవోకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నిత్యం జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలను తనిఖీ చేస్తున్నప్పటికీ ఆశించిన మేర ఫలితాలు మాత్రం కనిపించడం లేదు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల విషయంలోనూ సరైన పర్యవేక్షణ లేనట్లు తెలుస్తోంది. విద్యార్థుల స్నాక్స్‌కు సంబంధించి ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాకపోగా విద్యార్థులు అర్ధాకలితోనే ప్రత్యేక తరగతులకు హాజర వుతున్నారు. అర్ధాకలితో విద్యార్థులు చదువుతుండగా ఆ ప్రభావం వార్షిక పరీక్షలపై ఉండే అవకాశం ఉం దని విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్లోబల్ స్వచ్ఛంద సంస్థ పేరుతో అక్రమ నియామకాలు, విద్యాశాఖలో పనిచేస్తున్న సీనియర్ అసి స్టెంట్ సెలవులో ఉన్నప్పటికీ వేతనం మంజూరు చేయడం వంటి అంశాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విద్యాశాఖపై విమర్శలు వినవస్తున్నాయి.

పూర్తికాని సిలబస్...

మరో రెండు నెలల్లో పదో తరగతి వార్షిక పరీక్షలు ఉండగా.. ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి సిలబస్ పూర్తి కాలేదు. డిసెంబర్ నెలాఖరులోగా సిలబస్ పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ ఇంకా సిలబస్ పూర్తికాకపోగా రివిజన్ తరగతులు సైతం ఇంకా ప్రారంభం కాలేదు. సిలబస్ పూర్తికాని నేపథ్యంలో ఎప్పుడు రివిజన్ తరగతులు నిర్వహిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రతి యేడాది పదో తరగతి ఫలితాల్లో జిల్లాస్థానం కిందికి పడిపోతుండగా ఈ సారి మంచి ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే కసరతు చేయాల్సి ఉన్నా ఉపాధ్యాయులు, అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రత్యేక తరగతులను సైతం తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో పందో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వందలాది ఫైళ్లు పెండింగ్..

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్వీస్ ఫైళ్లు, పరిపాలన విభాగానికి సంబంధించిన ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అసిస్టెంట్ డైరెక్టర్ నాగజ్యోతి సైతం ఫైళ్లపై సంతకం విషయంలో ఆచితూచి వ్యవహరిస్తుండటంతో ఫైళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయి. ప్రతీ ఫైలుపై ఏడీ సంతకం తప్పనిసరి చేయాల్సి ఉంటుంది. ఆమె సంతకం తర్వాతనే డీఈవో సంతకాలు చేస్తారు. కానీ ఏడీ సంతకం చేయకపోవడంతో ఆ ఫైళ్లపై డీఈవో సైతం సంతకాలు చేయడం లేదు. దీంతో ఇద్దరి మధ్య సఖ్యత లేక పోవడంతో ఫైళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయి. కార్యాలయ సిబ్బంది సైతం ఫైళ్లు పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర నిరాశలో ఉన్నారు. కార్యాలయానికి ఎవరు వచ్చినా ఇప్పట్లో పనులు కావని కార్యాలయ సిబ్బంది చెప్పడం చూస్తుంటే విద్యాశాఖ కార్యాలయంలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. నిత్యం ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల సిబ్బంది విద్యాశాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పనులు మాత్రం కావడం లేదు. గతంలో ఒకటి రెండు రోజుల్లో అయిపోయిన పనులను సైతం ఇప్పుడు పది నుంచి పదిహేను రోజులు కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడంపై ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు పెదవి విరుస్తున్నారు.

> **సాంకేతిక కారణాల వల్లే ఫైళ్ల పెండింగ్..**
> **: అశోక్, డీఈవో**
> సాంకేతిక కారణాలు ఉన్నందువల్లే జిల్లా విద్యాశాఖలోని కొన్ని ఫైళ్లను పెండింగ్‌లో పెట్టడం జరిగింది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తొందరగానే ఫైళ్లను క్లియర్ చేస్తున్నాం.

అటకెక్కిన విచారణలు..

గతంలో జిల్లా విద్యాశాఖలో సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా బోగస్ ఉద్యోగాల పేరుతో స్వచ్ఛంద సంస్థ చేపట్టిన నియామకాలపై గత విద్యాశాఖ

మిగతా 8వ పేజీలో...

రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి వల్లే పసుపు బోర్డు

- మంత్రి తుమ్మలపై ఎంపీ అర్వింద్ వ్యాఖ్యలు దురదుష్టకరం : రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని దీని వెనక రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి ఉందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు 2023 డిసెంబరులో ప్రభుత్వం ఏర్పాటు కాగానే 2024 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వానికి నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని లేఖ రాశారని అదేవిధంగా సీఎం రేవంత్‌రెడ్డి సైతం ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారని అన్నారు. ఈ నెల 13న ఆగమేఘాల మీద పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్రం ప్రకటన విడుదల చేసిందని, 14వ తేదీన ఓ ప్రైవేటు హోటల్‌లో వర్చువల్ పద్ధతిలో పసుపు బోర్డును ప్రారంభించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను, పసుపు రైతులను ఆహ్వానించకుండా అంత తొందరగా ప్రారంభించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పసుపు బోర్డు ఏర్పాటులో ఎంపీ అర్వింద్ కృషి ఏమీ లేదని 2019లో ఎన్నికలకు ముందు తనను గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చారని ఆ తర్వాత స్పైసెస్ బోర్డు ఏర్పాటు చేశారని అన్నారు. స్పైసెస్ బోర్డు ఏర్పాటు తర్వాత రైతులు ఎంపీని ప్రశ్నిస్తే పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డు పెద్దదని చెప్పారని దీనివల్లే రైతులకు ప్రయోజనం ఉంటుందని మభ్య పెట్టారని అన్నారు. స్పైసెస్ బోర్డు ఉన్నప్పుడు మళ్లీ పసుపు బోర్డు ఎందుకు తెచ్చారని ఆయన ఎంపీని ప్రశ్నించారు. స్పైసెస్ బోర్డు ఏర్పాటు చేసి కేవలం కార్యాలయానికే పరిమితం చేశారని రైతులు, రైతు సంఘాల ఒత్తిడితో ఇప్పుడు పసుపు బోర్డు ఏర్పాటు చేసి దానిని కాగితాలకు పరిమితం చేయవద్దని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు.

26 నుంచి మరో నాలుగు పథకాలు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మహిళలకు ఆర్టీసీ ద్వారా మహాలక్ష్మి, మహిళలకు రూ.500లకే గ్యాస్

మిగతా 8వ పేజీలో...


నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మెప్మా ఆర్పీలు

నవంబరు నెల వేతనం చెల్లించాలి

- నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మెప్మా ఆర్పీల నిరసన

సుభాష్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నవంబరు నెల వేతనం చెల్లించాలని మెప్మా ఆర్పీలు నిరసన వ్యక్తం చేసారు. జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. కుటుంబ, కులగణన సర్వే చేయలేదన్న ఒక్క కారణంతోనే నవంబర్ వేతనాన్ని నిలుపుదల చేయడం సరైన పద్ధతికాదని ఆర్పీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెప్మా నాయకులు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ప్రభుత్వం 51రకాల సర్వేలు చేసిందని.. కొన్ని ఆరోగ్య సమస్యల వల్ల కుటుంబ, కులగణన సర్వే చేయలేదని ఈ విషయంపై అధికారులకు కూడా చెప్పామన్నారు. టూర్ డైరీలను కూడా పై అధికారులకు అందజేశామన్నారు. ఒక్క సర్వేచేయని కారణంగా టూర్ డైరీలను సబ్మిట్ చేయలేదని, నవంబర్ వేతనం 6వేలను ఆపివేశారన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదర్కోవాల్సి వస్తుందన్నారు. చాలామంది రిసోర్స్ పర్సన్స్ ఒంటరి మహిళలమని, వృత్తియే జీవనాధారంగా ఉన్న వారిమని, ఎన్నిరకాల సర్వేలు చేసినా రెమ్యూనిరేషన్ ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా నవంబర్ జీతాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సన్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

సర్వే షురూ..

- రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డులపై కొనసాగుతున్న సర్వే
- 20లోపు సర్వే పూర్తికి గడువు
- 26 నుంచి అమలు కానున్న నాలుగు సంక్షేమ పథకాలు


సిరికొండలో సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో సర్వే మొదలైంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలకు సంబంధించిన సర్వేను కొనసాగిస్తున్నారు. ఈనెల 20లోపు పూర్తయ్యే విధంగా బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ గ్రామాల వారీగా సర్వేను కొనసాగిస్తున్నారు. మండల స్థాయిలో ఇన్‌చార్జిలను నియమించి ఈ సర్వేను పూర్తి చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నారు. అర్హులైన వారిని గుర్తించి పథకాలను వర్తింపజేయనున్నారు. సాగు చేసే రైతులకు భరోసాను అందించడంతో పాటు అర్హులైన వారందరికీ మిగతా పథకాలను వర్తింపజేసే విధంగా సర్వే కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఈనెల 20లోపు సర్వేను పూర్తి చేసి వివరాలను గ్రామ పంచాయతీల్లో ప్రకటించనున్నారు. గ్రామ సభల ద్వారా వివరాలను చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

ఈ నెల 26 నుంచి రైతుభరోసా అమలు

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి రైతు భరోసాను అమలు చేయనుంది. ఈ పథకంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు రేషన్ కార్డు లేనివారికి ఇవ్వనున్నారు. కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట సంవత్సరానికి రూ.12వేలు అందించనున్నారు. ఈ పథకం కోసం గ్రామాల్లో ప్రస్తుతం వివిధ విభాగాల ఆధ్వర్యంలో సర్వేను కొనసాగిస్తున్నారు. రైతుభరోసాను పంట సాగు చేస్తున్న రైతులకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సాగు భూములను గుర్తించేందుకు గూగుల్ మ్యాప్స్ ఆధారంగా సర్వేను కొనసాగిస్తున్నారు. జిల్లాలో సర్వే కోసం 102 క్లస్టర్లుగా విభజించారు. ఈ క్లస్టర్ల పరిధిలో 448 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టారు. ప్రతీ గ్రామం పరిధిలో వ్యవసాయ భూములను గుర్తించడంతో పాటు సాగుకు యోగ్యం కాని భూములను కూడా గుర్తించి వాటి వివరాలను నమోదు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు కింద మొత్తం భూములకు ఇచ్చారు. వాటిలో పంట పండని భూములు కూడా ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతం పంట పండని భూములను గుర్తిస్తున్నారు. గ్రామాల్లో వ్యవసాయ

మిగతా 8వ పేజీలో...

సమగ్ర వివరాలు సేకరించాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ధర్పల్లి/సిరికొండ జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, ఆహారభద్రత, ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలకు క్షేత్రస్థాయిలో అర్హుల సమగ్ర వివరాలను సేకరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. గురువారం ధర్పల్లి మండలంలోని మైలారం, దుబ్బాక, ధనంబండా గ్రామాలతోపాటు సిరికొండ మండలం పెద్దవాల్గోట్, సిరికొండ, మైలారం గ్రామాల్లో చేపడుతున్న సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలుసూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్‌కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలనతో సరి చూసుకోవాలని అన్నారు. ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ వేరిఫికేషన్‌కు వెళ్లే ముందే ఆయా గ్రామాల్లో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రాజేంద్రకుమార్, తహసీల్దార్లు, ఆర్ఐ, తదితరులు ఉన్నారు.

ఫటా..ఫట్...

20 తేదీలోగా గ్రామాల్లో సభలను పూర్తి చేస్తాం

● డిచ్‌పల్లి తహసీల్దార్ ప్రభాకర్



ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో రైతు భరోసా సభలు ఎలా జరుగుతున్నాయి ?

తహసీల్దార్:మండలంలోని 33గ్రామాల్లో రైతు భరోసా గ్రామ సభలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి 20 తేదీలోగా అన్ని గ్రామాల్లో సభలను పూర్తి చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తాం

ఆంధ్రజ్యోతి:గ్రామసభలలో ఏటువంటి అంశాలు సేకరిస్తున్నారు?

తహసీల్దార్:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, ఇందిరమ్మఇళ్లు, ఆహారభద్రత, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా సంక్షేమకార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సర్వే జరిపివివ రాలు సేకరిస్తున్నం

ఆంధ్రజ్యోతి: సర్వేనిర్వహనపై అధికారులకు ఎలాంటి సూచనలు చేశారు?

తహసీల్దార్: గ్రామాల్లో నిర్వహించే సంక్షేమ పథకాల సర్వే అర్హులైన లబ్ధిదారులను పారదర్శంగా ఎంపిక చేయాలని సూచనలు ఇచ్చాం. అర్హులైన కుటుంబాలను సర్వేలో తప్పకుండా చేర్చాలని ఆదేశాలు ఇచ్చాం .

ఆంధ్రజ్యోతి: రైతు భోరేసా విధివిధానాలు ఏంటి?

తహసీల్దార్: ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా పథకానికి సంబంధించి వ్యవసాయ యోగ్యానికి లేని భూములను సర్వే నంబర్‌లు గా గుర్తించి, నిజమైన సాగు యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వచ్చేలా పోర్టల్ లో నపోదు చేస్తున్నాం.

● (ఆంధ్రజ్యోతి, డిచ్‌పల్లి)

రేపు మెగా రక్తదాన శిబిరం

బోధన్‌రూరల్,జనవరి16(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం బోధన్‌లో ఎన్‌టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎన్‌టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు పల్లెంపాటి శివన్నారాయణ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని రాకాసిపేటలో గల అయ్యప్ప కమాన్ ఎదురుగా ఉన్న బొప్ప శ్రీను హాల్‌లో ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్‌టీఆర్ అభిమాన సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమంఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ అభిమాన సంఘం ఉపాధ్యక్షులు సాంబిరెడ్డి, కోట గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీ.గాంధీ, సంయుక్త కార్యదర్శులు ఏశాల రవీందర్, కృష్ణారెడ్డి, కోశాధికారి కృష్ణమోహన్, కార్యవర్గ సభ్యులు సాంబశివరావు, పాండురంగా రెడ్డి, బాల్‌రెడ్డి, జీవన్ రెడ్డి, బాలస్వామి, సూరిబాబు, రావెళ్ల శ్రీనివాస్, రామారావు, సుధాకర్, పావులూరి వెంకటేశ్వర్ రావులతో తదితరులు పాల్గొన్నారు.

మచ్చర్లలో జైపాల్‌రెడ్డి జయంతి



మచ్చర్లలో జైపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఆర్మూర్‌రూరల్, జనవరి16(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలంలోని మచ్చర్ల గ్రామంలో గురువారం మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాధనలో జైపాల్‌రెడ్డి పోషించిన పాత్ర మరువలేనిదని, రాజకీయాల్లో నైతిన విలువలకు ప్రాధాన్యం ఇచ్చే మహోన్నత వ్యక్తిగా జైపాల్‌రెడ్డి నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ సమీర్, జితేందర్, మల్లేష్, సంజీవ్, నవీన్, రమేష్, వినయ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యువతికి వేధింపులు

● ఐదుగురు యువకులపై కేసు నమోదు

నందిపేట,జనవరి 16(ఆంధ్రజ్యోతి):నందిపేట మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువతిని బుధవారం రాత్రి ఐదుగురు వ్యక్తులు వేధించారు. ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం..నందిపేట మండలంలోని ఒకగ్రామానికి చెందిన యువతిని వన్నెల్(కె),సిద్ధాపూర్ గ్రామాలకు చెందిన ఐదు గురు యువకులు వెంబడించారు. అంతే కాకుండా ఆ యువతిని వేధించి, దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మండలంలోని సిద్ధాపూర్ గ్రామా నికి చెందిన దాసరి సాయిరాం, కారాడి సృజన్, కొండూర్ రాహుల్ అదే విధంగా వన్నెల్(కె) గ్రామానికి చెందిన బుర్రి విఘ్నేష్, సలిగంటి సాయి కుమార్ అనే ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్

కామారెడ్డిటౌన్,జనవరి 16(ఆంధ్రజ్యోతి):ప్రాంతీయ రవాణా అథారిటీ మెం బర్‌గా ప్రభుత్వం ద్వారా నియమించబడిన ఎజాజ్ ఖాన్ గురువారం కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ ఉత్తర్వులను అందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కమ్మర్‌పల్లి మండల శాఖ కార్యవర్గం ఎన్నిక

కమ్మర్‌పల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి):ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్య క్షుడు మందకృష్ణ మాదిగా, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు గురువారం కమ్మర్‌పల్లి మండల ఎమ్మార్పీఎస్ నూతన పాలకవర్గ కమిటీని గురువా రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్, మండల ఇన్‌చార్జి సింగారపు భూమేశ్వర్, మాజీ సర్పంచ్ ఉగ్గెర భూమేశ్వర్, కమ్మర్‌పల్లి శాఖ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల మాదిగ సంఘాల సభ్యులు సమావేశమై మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాలెపు కిషోర్(హసాకొత్తూర్),ఉపాధ్యక్షుడి పత్రిశ్రావన్(కమ్మర్‌పల్లి)ప్రధాన కార్యదర్శి కొలిప్యాక బోర్రన్న(కోనాసముందర్), కార్యదర్శి ధర్పల్లి రాకేష్ (నర్సాపూర్)సంయుక్త కార్యదర్శి దేవేందర్ (చౌట్‌పల్లి) కోశాధికారి పోడేటి ధర్మయ్య (హసాకొత్తూర్) ప్రధానసలహాదారులుగా గంగాధర్(కమ్మర్‌పల్లి), పత్రిరవి(ఉప్లూర్), పాలె పురాజేశ్వర్,రవికిరణ్ (నాగాపూర్)లు ఎన్నికయ్యారు.

ఆలూర్ సొసైటీ తనిఖీ

ఆర్మూర్‌రూరల్, జనవరి16(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని గురువారం జిల్లా వ్యవసాయాధికారి వాజిద్‌హుస్సెన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు ఎరువులను సకా లంలో అందుబాటులో ఉంచాలని, వీపీఎస్ మిషన్ ద్వారా జరిపిన అమ్మకాలను, దానికి సంబంధించిన రికార్డులను ఆయ న పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాంబాబు, కార్యదర్శి మల్లేష్, సొసైటీ సిబ్బంది ముత్యం,దేవరాజ్, గంగారాం, పాల్గొన్నారు.



అర్గుల్‌లో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్



కోటగిరిలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో



వెంచిర్యాల్‌లో సర్వేను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారిణి స్రవంతి

సర్వేలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలి

● అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్

జక్రాన్‌పల్లి, జనవరి16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను పొందేందుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని అర్గుల్ గ్రామంలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు పొందేందుకు ఇంటింటికి వెళ్ళి అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సర్వే తీరును అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్ పరిశీలించి లబ్ధిదారుల వివరాలు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు సర్వేలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని, ఏలాంటి తావు లేకుండా గుర్తించలన్నారు. లబ్ధిదారులను గుర్తించేందుకు ఈనెల 21 నుంచి గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సతీష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను గ్రామాల అధికారులు క్షేత్ర స్థాయిలో అధ్యాయనం చేసి వాస్తవ పరిస్థితులను సర్వేలో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు ఆదేశించారు. గురువారం మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన సర్వే తీరును అదనపు కలెక్టర్ పరిశీలించి తహసీల్దార్ ప్రభాకర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాగుకు యోగ్యం లేని జాతీయ రహదారి పక్కన భూముల వివరాలు సేకరించి నివేదిక అందజేయాలని ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. సర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలని అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రతిపాదికన గుర్తిస్తున్నారు, సమగ్రంగా వివరాలు సేకరించి వివరాలను రిజిస్ట్రార్‌లలో నమోదు చేయాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్, వెరిఫికేషన్ వేగంగా జరగాలని సూచించారు. వ్యాపార వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను గుర్తించి పూర్తి వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయలన్నారు. ఈ నెల20 తేదిలోపు అన్ని గ్రామాల్లో వెరిఫికేషన్ పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ అధికారి సుధ మాధురి, కార్యదర్శి వినయ్ , పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:రాష్ట్రప్రభుత్వం జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు కమ్మర్‌పల్లి మండలంలోని గ్రామాల్లో వ్యవసాయయోగ్యంగా లేని భూముల నిర్ధారణసర్వే కార్యక్రమం మండలంలో 4 టీములుగా అధికారులు గురువారం చేపట్టారు. కమ్మర్‌పల్లి తహసీల్దార్ అంజనేయులు, మండల వ్యవసాయాధికారి రమ్య అధికారుల చేపట్టిన నిర్ధారణ సర్వేను పర్యవేక్షిస్తున్నారు. కమ్మర్‌పల్లి, ఉప్లూర్, నాగాపూర్, దమన్నపేట్ గ్రామాల్లో ఎంఆర్ఐ సతీష్, ఏవోలు రమేష్, సంధ్య టీమ్ సభ్యులుగా నిర్ధాన చేపడతారని, రెండో టీంలో ఏఈవోలు సంధ్య, వినయ్, దీపక్‌లు హసాకొత్తూర్, బషీరాబాద్ గ్రామాల్లో నిర్ధారణ చేపడతారని, టీమ్ 3లో ఏఈవో వినయ్, ఎంపీఎస్‌వో రమేష్ చౌట్‌పల్లి, లక్ష్మాపూర్, ఇ నాయత్ నగర్ టీమ్4లో ఏఈవో శ్యాం, జునియర్ అసిస్టెంట్ అమృత్‌లు కోనాసమందర్, నర్సాపూర్, కోనాపూర్ గ్రామాలలో వ్యవసాయ యోగ్యత లేని భే ముల నిర్ధారణ చేస్తాని తెలపారు. కాగా భూభారతి పోర్టల్‌లో (ధరణిలో) వ్య వసాయ భూములగా నమోదైన వ్యవసాయ యోగ్యకాని భూములను గుర్తించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన అన్నిరకాల భూములు, రియల్ ఎస్టేట్, లేఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాంలకు కేటాయించిన, మైనిగ్‌లకు వినియోగిస్తున్న భూము లు, ప్రభుత్వం సేకరించిన అన్నిరకాల భూములు రాళ్లురప్పలు,గుట్టలతో నిండి వ్యసాయానికి యోగ్యంగా లేని భూముల నిర్ధారణ జరుగుతుందని తెలిపారు.

కోటగిరి: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేది నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాలపై సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కోటగిరి మండల కేంద్రంలో గురువారం సంక్షేమ పథకాలపై సర్వే ప్రారంభమైంది. సర్వేను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులపై సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోటగిరి: సాగుకు ఆమోదయోగ్యంగా లేని భూములను గుర్తించేందుకు సర్వేను ప్రారంభించినట్లు తహసీల్దార్ గంగాధర్ పేర్కొన్నారు. కోటగిరి మండలంలోని లింగాపూర్, బర్ధీపూర్, యాద్గార్‌పూర్, వల్లభాపూర్ గ్రామాలలో గురువారం సాగుకు యోగ్యంగా లేని భూముల సర్వేను ఆయన పరిశీలించారు. రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్ అధికారులతో గ్రామస్థాయిలో సర్వే కొనసాగుతుందన్నారు. కోటగిరి మండలంలో రెండు బృందాలను ఏర్పాటు చేసి సర్వే కొనసాగిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ యెడల భూములను గుర్తించడంతో పాటు సర్వే నెంబర్ల ఆధారంగా వివరాలు సేకరిస్తామన్నారు. ఆర్‌ఓఆర్, పట్టాపాసు పుస్తకాల జాబితా, భూభారతి పోర్టల్ నుంచి జాబితా, విలేజ్ మ్యాప్‌ల ఆధారంగా సర్వే కొనసాగుతుందన్నారు. అన్ని రకాల పరిశీనలతో సాగుకు యోగ్యంగా లేని భూముల వివరాలను సేకరించి జాబితాను సిద్ధం చేస్తామన్నారు. గ్రామస్థాయిలో సర్వేలో రూపొందించిన సర్వేలో గ్రామసభల్లో ప్రవేశపెట్టి ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ హుస్సేన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికపై సర్వే

రైతుల భరోసా లబ్ధిదారుల ఎంపికకై సర్వే నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎమ్మార్వో సురేందర్ నాయక్ తెలిపారు. పొతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ నెల 26వ తేది నుంచి అమల్లోకి రానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ వంటి అంశాలపై రైతు వేదికలో అవగాహన కల్పించారు. సాగుకు యోగ్యంగా లేని భూముల వివరాలు సేకరించి నివేదిక రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నిశిత తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్ మండలంలోని నాగంపేట్, వెంచిర్యాల్, రెంజర్ల గ్రామాల్లో కొనసాగుతున్న రేషన్‌కార్డుల సర్వేను గురువారం ముప్కాల్ మండలం ప్రత్యేక అధికారిణి స్రవంతి సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ రేషన్‌కార్డు సర్వే పక్కగా నిర్వహించాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించింది. ఈ సర్వేలో ఎంపీవో గౌస్‌మోయినోద్దిన్, ఏవో సాయికృష్ణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

నవీపేట: అర్హులైన రైతులకు రైతు భరోసా అందించడానికి గురువారం మండలంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. మండలంలోని యంచ, నాగేపూర్, జన్నేపల్లి, ఫత్తేనగర్, రాంపూర్, నాళేశ్వర్‌లలో ఈ సర్వే నిర్వహించారు. వ్యవసాయానికి అనుకూలంగా లేని రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములు, రియల్ ఏస్టేట్, రోడ్లు, గోదాములుగా మారిన భూములు, ఇళ్లు, కాలనీలుగా మారిన భూములను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ నాయబ్ తహసీల్దార్ తెలంగ్ రావు, ఏవో నవీన్ కుమార్, బాపు రావు, విజయ్ కుమార్, చందరి లక్ష్మణ్, ధర్మాజీ, నర్సింలు, ఏఈవో అపూర్వ పాల్గొన్నారు.



చౌట్‌పల్లిలో ఇటుకబట్టీలవద్ద సర్వేపనితీరును పర్యవేక్షిస్తున్న తహసీల్దార్



దేగాంలో రేషన్‌కార్డుల సర్వే నిర్వహిస్తున్న కార్యదర్శి శ్రీనివాస్

మోస్రా: మోస్రా, చందూర్ మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు బంధు, రేషన్ కార్డులపై మండల అధికారులు ప్రత్యేకంగా ఇంటింటికి తిరిగి రేషన్ కార్డు, పంట భూమి ఉన్న వ్యక్తులను, అదే విధంగా లేని వ్యక్తులను గుర్తించి వివరాలు సేకరించారు. గ్రామ పంచాయతీకి గ్రామ పెద్దలను పిలిచి వారితో సర్వే నంబర్ల ప్రకారం సర్వే చేసి కొన్ని సర్వే నంబర్లలో ప్లాట్లు చేసినవి, ఏదైనా కట్టడాలు నిర్మించిన వాటిని గుర్తించి వాటి యొక్క ఆ భూముల యొక్క హక్కుదారులను పిలిచి రైతుబంధు రాదని వివరించారు. వీటి యొక్క పూర్తి వివరాలు గ్రామ సభలు నిర్వహించి పూర్తిగా వివరాలు తెలియ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మస్రా మండల స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్, చందూర్ ఎమ్మార్వో శాంత, ఎంపీడీఓ నీలావతి, మోస్రా ఎమ్మార్వో మారుతి, ఏఈఓ సప్తగిరి, ఆయా గ్రామాల గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆలూర్ మండలం దేగాం గ్రామంలో కులగణన సర్వే ఆదారంగా రేషన్‌కార్డుల జారీ కోసం అధికారులు సర్వే నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శ కాలను జారీ చేసింది. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వినతులను పరిష్క రించేందుకు విధివిధానాలను తయారు చేసింది. కులగణన సర్వే ఆదారంగా రేషన్‌కార్డుల జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఇందుకు అనుగు ణంగా దేగాంలో గురువారం సర్వే ప్రక్రియను పంచాయతీకార్యదర్శి శ్రీనివాస్ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్వే జరిపి క్షేత్రస్థాయిలో దరఖా స్తులను పరిశీలించి అధికారులకు నివేదిస్తామన్నారు.

ప్రేమ వ్యవహారమే.. హత్యకు కారణం

● ఇద్దరు స్నేహితులతో యువతి ప్రేమాయణం

● ఆ తర్వాత ప్రియుడితో కలిసి మరో ప్రియుడిని హత్య చేసిన వైనం

● వివరాలు వెల్లడించిన పోలీసులు



బాల్కొండలో హత్య వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీధర్‌రెడ్డి

ముప్కాల్ / మెండోర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : వారిద్దరూ మంచి స్నేహితులు. ఇద్దరికీ ఒకరికి తెలియకుండా మరొకరితో గుట్టుగా ప్రేమాయణం నడిపిందో యువతి. చివరకు ఓ ప్రియుడు తమకు అడ్డొస్తున్నాడని మరో ప్రియుడితో కలిసి హత్య చేసిన ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని మెండోర మండలం బుస్సాపూర్‌లో ఈనెల 14వ తేదీన జరిగిన దిలీప్ శర్మ అనే వ్యక్తికి సంబంధించిన హత్య కేసు వివరాలను ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి గురువారం బాల్కొండలోని సర్కిల్ కార్యాలయంలో వెల్లడించారు. సీఐ శ్రీధర్‌రెడ్డి కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన దిలీప్‌శర్మ (36) పదేళ్ల క్రితం నిజామాబాద్ జిల్లా మెండోర మండలంలోని బుస్సాపూర్‌కు వచ్చి స్థిరపడ్డాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దిలీప్‌శర్మ స్థానికంగా ఉన్న ఓ ప్రయివేటు ఆస్పత్రిలో కంపౌండర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి మెండోరకు చెందిన ఓ ప్రైవేటు పాఠశాలలో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్న శ్రీకర్‌తో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ కలిసి తరచూ మద్యం తాగేవారు. అయితే అదే పాఠశాలలో కొడిచర్ల గ్రామానికి చెందిన అక్షయ అనే యువతి టీచర్‌గా పని చేస్తోంది. ఈమెకు కొంత కాలంగా శ్రీకర్‌తో ప్రేమ వ్యవహారం నడుస్తోంది. దీంతో అక్షయను శ్రీకర్ తన స్నేహితుడైన దిలీప్ శర్మకు పరిచయం చేయించాడు. ఆ తర్వాత దిలీప్ శర్మతోనూ సదరు యువతి ప్రేమాయణం నడిపించింది. కొంతకాలం తర్వాత అసలు విషయం తెలుసుకున్న దిలీప్‌శర్మ.. అక్షయకు దూరంగా ఉండాలని శ్రీకర్‌ను హెచ్చరించాడు. అక్షయను మరిచిపోవాలని, లేకుంటే చంపేస్తానని బెదిరించాడు. ఈ క్రమ ంలో ఈనెల 13వ తేదీ న సంక్రాంతిపండుగకు తన సొంత గ్రామానికి దిలీప్ శర్మ భార్య, తన ఇద్దరు పిల్లలతో కలిసి వెళ్లింది. ఇదే అదునుగా భావించిన దిలీప్‌శర్మ గత సోమవారం రాత్రి అక్షయను, శ్రీకర్‌ను మాట్లాడేది ఉందంటూ.. తన ఇంటికి రావాలని కోరాడు. దీంతో వారిద్దరూ దిలీప్‌శర్మ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా దిలీప్‌శర్మ, శ్రీకర్‌లు విపరీతంగా మద్యం తాగారు. అయితే తనను చంపుతానని బెదిరించిన దిలీప్ శర్మ మాటను మనస్సులో పెట్టుకొని.. ఎలాగైనా అతన్ని చంపేసి అడ్డు తొలగించుకోవాలని శ్రీకర్.. అక్షయతో కలిసి ముందుగానే పక్కా ప్లాన్ వేసుకున్నారు. ఇందుకు ఆమె కూడా సరేనంది. ఆ తర్వాత దిలీప్ ఫుల్లుగా మద్యం తాగి నిద్రలోకి జారుకోగానే.. శ్రీకర్, అక్షయలు అతని తలపై సిమెంట్ ఇటుకతో గట్టిగా బాది ఇంటికి తాళం వేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఆ తర్వాత ఆధారాలు సేకరించిన పోలీసులు గురువారం బుస్సాపూర్‌లో ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. వీరిద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కేసును ఛేదించిన బాల్కొండ, మెండోర ఎస్సైలు నరేష్, నారాయణను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

ప్యాకేజీ 21 పనులు త్వరగా పూర్తి చేయాలి



ముల్లంగిలో గోదాములను పరిశీలిస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

డిచ్‌పల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఏన్నో ఏళ్లుగా రైతులు ఎదురు చూస్తున్న మంచిప్ప ప్యాకేజీ 21 , 22 పనులు ఆలస్యం కావడంతో రైతాంగానికి సాగు నీరు అందక పంట పొలాలు సాగు కావడం లేదని రైతుల శ్రేయస్సు దృష్ట్యా ప్యాకేజీ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేల చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని రైతులు కోరారు. గురువారం డిచ్‌పల్లి మండలం లోని ముల్లంగి గ్రామ శివారులో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తన వ్యవ సాయ పంట పొలాల్లో నిర్మిస్తున్న గోదాములను పరిశీలినకు వచ్చిన ఎమ్మెల్యేకు శాలువతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడి స్థానిక రైతులు సుదర్శన్ రెడ్డి ని మంచిప్ప ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి రైతులు సాగు నీరు అందించేల చొరవ చూపాలని కోరారు. బర్ధిపూర్ ఎత్తిపోతల పథకం ఉన్న అందులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో లిఫ్ట్ మూ లన పడిందని దీని కారణంగా ఆయకట్టు భూములకు సాగు నీరు అందడం లే దని రైతులు తెలిపారు. ఈ విషయంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ.. మంచిప్ప ప్రాజెక్టుప్యాకేజీ 21 పనులు ఏ విధంగా జరిగితే రైతాంగానికి మేలు ఉంటుందో చెప్పాలని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంలో స్థానిక రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయాలని రైతులకు ఆయన సూచించారు. కులస్‌పూర్-ముల్లంగి చెరువులోకి వచ్చే పంట కాలువ సీసీ లైన్ చేయించాలని ఎమ్మెల్యేను కోరారు.ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, నాయకులు పెద్దొళ్ల శ్రీనివాస్, మిటపల్లి రాజన్న పార్టీ నాయకులు ఇబ్రహీం, మదుసుధన్, పాల్గొన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటు పట్ల రైతుల హర్షం

మోస్రా/నవీపేట, జనవరి16(ఆంధ్రజ్యోతి): మోస్రా, చందూర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పసుపు రైతులను ఓట్ల కోసం వాడుకుని వాళ్లకు మొండి చేయి చూపించాయని కాని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా పసుపు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాళ్ల విన్నపాన్ని స్వీకరించి పసుపు రైతుల దశాబ్దాల కలను నెరవేస్తూ పసుపు బోర్డుకు ఆమోదం తెలిపి కార్యాలయాన్ని కూడా ఇందూరు జిల్లాలోనే ఏర్పాటు చేయడం చాలా హర్షదగ్గ విషయమని అన్నారు. బోర్డు చైర్మన్‌గా పల్లె గంగారెడ్డిని నియమించడం రైతులకు శుభసూచకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాడిశెట్టి విఠల్, ప్రధాన కార్యదర్శి గణేష్, లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ నరెడ్ల నర్సింలు, మండల ఉపాధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు శివ కిరణ్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి యోగేశ్వర్ గౌడ్, విఘ్నేష్‌రెడ్డి, బన్నీరెడ్డి, బాలకృష్ణ రెడ్డి, శైలేష్, అజయ్, నికిల్, సుమంత్ రెడ్డి, భార్గవ్, శ్రీధర్‌గౌడ్, సాయికృష్ణ,కార్యకర్తలు పాల్గొన్నారు. పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సరిన్, వంశీమోహన్, శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, శ్రీకాంత్, రాజేందర్ గౌడ్, రాజశేఖర్, గణేష్, భూషణ్, రాము, గంగాధర్, ప్రవీణ్, రాధ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

మాక్లూర్,జనవరి16(ఆంధ్రజ్యోతి)మాక్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించగా ఇద్దరు మద్యం తాగి పట్టుబడగా వారికి గురువారం న్యాయాధికారి ముందు హాజరుపర్చాగా ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష, మరోకరికి ఒకరోజు జైలు శిక్ష విధించినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.మద్యం తాగివాహనాలు నడపవద్దని, ఎస్సై హెచ్చరించారు.

జక్రాన్‌పల్లి: డ్రంకెన్ డ్రైవ్‌లో పెట్టుబడ్డ మోపాల్‌కు చెందిన ఇందూరు నాగరాజుకు రెండు రోజుల జైలు శిక్ష విధించారని ఎస్సై సీహెచ్.తిరుపతి తెలిపారు.గురువారం ఆర్మూర్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాదర్ ముందు ఉంచగా ఇందూరు నాగరాజుకు రెండు రోజుల జైలు శిక్ష విధించారని ఎస్సై తెలిపారు.

అక్లూర్‌లో రేషన్‌కార్డుల పరిశీలన

వేల్పూర్, జనవరి16(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అక్లూర్ గ్రామంలో రేషన్‌కార్డులను ఎంపీవో సాయిలు పరిశీలించారు. గత ప్రజాపాలనలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో 52కొత్తగా రేషన్ కార్డులుమంజూరయ్యాయని, లబ్ధిదారులను అర్హులో కాదో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి రాజేశ్వర్, జీపీ సిబ్బంది, పాల్గొన్నారు.

పచ్చలనడ్కుడలో రైతు భరోసాపై అవగాహన

వేల్పూర్, జనవరి16(ఆంధ్రజ్యోతి):మండలంలో పచ్చలనడ్కుడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతుభరోసా కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో గురువారం రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆర్ఐ గోపాల్, ఏఈవో స్నేహశ్రీలు మాట్లాడుతూ ఎవరైతే రైతులు పొలాలు,తోటలు ఉన్నభూమిని ప్లాట్లుగామార్చారో రైతులు స్వచ్ఛందంగా చెప్పాలని సూచించారు. దీనికి కాంగ్రెస్ నాయకులు టక్కరి గంగాధర్, గట్టవుతాల నర్సారెడ్డి, పొగుల గంగాదర్, సీహెచ్.మోహన్, ఏనుగు నవీన్‌లతో పాటు ఇతర రైతులు తమకు ప్లాట్లపై రైతు భరోసా వదులుకుంటామని స్వచ్ఛందంగా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

జంగంపల్లిలో చైన్‌స్నాచింగ్

● మెడలో నుంచి పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన ఇద్దరు యువకులు

● అనుమానితుల ఫొటోలను విడుదల చేసిన పోలీసులు



బైక్‌పై వెళ్తున్న అనుమానితులు

భిక్కనూరు,జనవరి16(ఆంధ్రజ్యోతి): బైక్‌పై వెళ్తున్న తల్లి,కుమారుడిని మాటల్లో పెట్టి తల్లి మెడలో నుంచి బంగారు పుస్తెలతాడును దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామశివారులో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రామారెడ్డి మండలకేంద్రానికి చెందిన కుమ్మరి మణెమ్మ తన కుమారుడు భాస్కర్‌తో కలిసి తలమడ్లలో బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా జంగంపల్లి శివారులో తలమడ్ల రోడ్డుపై అదే వైపు హోండా యూనికార్న్ బైక్‌పై వచ్చి న హెల్మెట్ ధరించిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ ఆపి తల్లికొడుకును మాటల్లో పెట్టి మణెమ్మ మెడల్లో నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడును తెంపుకుని పరారయ్యారు. ఈ ఆకస్మిక ఘటనతో ఏమిచేయాలో తెలియని వారు లబోదిబోమంటూ వారిని పట్టుకునే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. ఈ విషయం తెలుసుకున్న భిక్కనూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలిని వివరాలు అడిగి తెలుసుకుని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలి పారు. కాగా తలమడ్ల, జంగంపల్లి వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి బాధితురాలి అందించిన వివరాల ప్రకారం అనుమానితుల ఫొటోలను పోలీసులు విడుదల చేశారు.



మాల వేసుకున్న శివస్వాములు

శివనామస్మరణతో మార్మోగిన సిద్ధరామేశ్వర ఆలయం

భిక్కనూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని దక్షిణ కాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయం శివస్వాముల శివనామస్మరణతో గురువారం మార్మోగింది. దోమకొండ మండలానికి చెందిన 25మంది ఆలయంలో శివ మాలధారణ స్వీకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిసంవత్సరం సిద్ధరామేశ్వర ఆలయంలో మాల ధారణ వేసుకుని మండలం రోజుల పాటు నియమనిష్ఠలతో శివయ్య సేవలో ఉండడం జరుగుతుందన్నారు.

మత్తడి పోచమ్మ ఆలయానికి రూ.10లక్షల విరాళం



లింగంపేటలో విరాళం అందజేస్తున్న హైకోర్టు న్యాయవాది

లింగంపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాచీన, చారిత్రక ఆలయం మత్తడి పోచమ్మ ఆలయానికి సామాజిక సేవకుడు హైకోర్టు సీనియర్ న్యాయవాది మోహిన్ షైమద్ ఖాద్రీ గురువారం రూ.10లక్షల విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటి ఇప్పటివరకు రూ. 40లక్షలు సేకరించినట్లు గౌరవ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ తెలిపారు. గ్రామం నుంచి ఆలయం వరకు రెండు కి.మీ దూరం వరకు రోడ్డు కోసం రూ.కోటి మంజూరు కాగా రోడ్డు పనులు జరుగుతు న్నాయి. రూ.కోటితో ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు గ్రామంలో ఇంటింటీ విరా ళా లు సేకరిస్తున్నారు. అందులో బాగంగా గురువారం ఖాద్రీని ఆలయకమిటి కలువ గా రూ.10లక్షలు అందజేశారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహయం ఎప్పుడూ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్, గౌరవ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, నారాగౌడ్, ఎల్లమయ్య, మారుతి, కౌడ రవి, కౌడ శ్రీను, బర్ల చందు, భైరయ్య, మంగళి నారాయణ ఉన్నారు.

ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగు పరుస్తాం

● జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్



రోగులతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

ఖిల్లా, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వచ్చే రోగులను మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత గురువారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన 'ప్రభుత్వ ఆస్పత్రిలో అమానవీయ ఘటనలు' కథనానికి స్పందించారు. ఈ సందర్భంగా వైద్యులతో కలిసి లావారిస్ వార్డులో రోగుల పరిస్థితిపై ఆరా తీశారు. వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగారు. వార్డులను పరిశీలించారు. వార్డుల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా ఆస్పత్రికి వచ్చే ప్రతీ రోగికి మెరుగైన వైద్య సేవలు అందిం చాలని, ఎటువంటి ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతీ వార్డులో రోగుల కోసం అన్ని వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిరుపేద రోగులు చికిత్స కోసం ఇక్కడికి వస్తారని వారికి ఏ లోటు కల్గించకుండా వైద్య సేవలు అందించాలని అన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్

బాన్సువాడ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవితను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. రూ.2 లక్షల రుణ మాఫీ నియోజక వర్గంలోని ఏ గ్రామంలో జరిగిందో నిరూపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. అదే విధంగా బాన్సువాడ నియోజకవర్గానికి రూ.10 వేల కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మోచి గణేష్, సూరి, గౌస్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్భరంగా మారిన ఆటోవాలాల జీవితాలు

● ఉచిత బస్సు ప్రయాణంతో వెంటాడుతున్న కష్టాలు ● ఫైనాన్స్ కట్టలేక నగలు తాకట్టు ● సర్కారే ఆదుకోవాలని డ్రైవర్ల వేడుకోలు

బాన్సువాడటౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటోవాలాల జీవితాలు ఆగమాగమైపోతున్నాయి. ఆటోల్లో ప్రయాణికులు రాక, సరైన గిరాకీలు లేకపోవడంతో దుర్భరమైన జీవితాన్ని గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఒక వైపు ఆటోలు నడవక, మరో వైపు ఫైనాన్స్ కంపెనీల ఒత్తిళ్లతో ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. తమ సమస్యలను ప్రభుత్వానికి ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతోంది. కనీస గిరాకీ కూడా లేకపోవడంతో కుటుంబ పోషణ కూడా భారమౌతోందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

ఉచిత బస్సు ప్రయాణంతో కష్టాలు

ప్రభుత్వం మహాలక్ష్మీ పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. దీంతో ఆటోవాలాలకు గట్టి దెబ్బ తగిలింది. పథకం ప్రవేశపెట్టడానికి ముందు రోజుకు ఆటో డ్రైవరు సుమారుగా 1000 నుంచి 1500 సంపాదించేవారు. దీంతో వారి కుటుంబపోషణ సులభంగా ఉండేది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. రోజుకు కనీసం 500రూపాయలు కూడా రావడం లేదని ఆటోవాలాలు తల్లడిల్లిపోతున్నారు. ఒక్కోసారి పెట్రోలు , డీజిల్ చార్జీలు కూడా రావడం లేదని , అప్పులు చేసి ఆటోలు నడుపుతున్నామని వారు కన్నీటి పర్యంతమవుతున్నారు. బతుకు బండిని ఎలా లాగాలో దిక్కుతోచని స్థితిలో మగ్గిపోతున్నారు. కొందరి కుటుంబాలైతే ఏకంగా రోడ్డున పడేవిధంగా మారాయి.



బాన్సువాడ బస్టాండ్ వద్ద గిరాకీలు లేక నిలిచిన ఆటోలు

బతుకులెలా ఎల్ల దీయాలే

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటోలకు గిరాకీలు లేకుండా పోయాయి. ప్రభుత్వ ఆలోచన మంచిదే అయినప్పటికీ ఆటోల మీద ఆధారపడి జీవనం గడిపే వారికి చాలా కష్టంగా మారింది. ప్రస్తుతం రోజుకు రూ.200 కూడా ఇంటికి తీసుకెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే ఆలోచించి ఆటోవాలాలకు భరోసా కల్పించే విధంగా పథకం అమలు చేయాలని కోరుతున్నారు.

ఫైనాన్స్ కట్టలేని పరిస్థితి



● ప్రకాశ్, ఆటో డ్రైవర్ , బాన్సువాడ.

నేను బాన్సువాడ పట్టణంలో ఆటో నడుపుతున్నాను. కొన్నేళ్ల ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్నా. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో గిరాకీలు లేక ఇబ్బందులు పడుతున్నాం. రోజుకు రూ.500 కూడా తీసుకెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఆటోకు ఫైనాన్స్ కట్టలేని దుస్థితి దాపురించింది. ఫైనాన్స్ కంపెనీల ఒత్తిళ్లకు నగలు తాకట్టు పెట్టాల్సి వస్తోంది. ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నా.

ప్రభుత్వమే కొత్త పథకంతో ఆదుకోవాలి

● ఖలీల్ , సీఐటీయూ జిల్లా నాయకుడు



ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోడ్రైవర్ల జీవితాలు చతికిలబడ్డాయి. ఆటోల కొనుగోళ్లకు తీసుకున్న అప్పుగా తీసుకున్న ఫైనాన్స్ చెల్లించడం, కుటుంబ పోషణ భారంగా మారుతోంది. ప్రభుత్వమే కొత్త పథకంతో ఆటోడ్రైవర్లను ఆదుకోవాలి.

ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

● ఉర్దూ ఘర్ అభివృద్ధికి రూ.50లక్షలు ● నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని పునః ప్రారంభానికి చర్యలు : ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్‌రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను అమలు పరుస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం తెలంగాణ ఆడపడుచులకు వరం లాంటిదన్నారు. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి పూర్తి స్థాయి చర్యలు చేపడుతున్నామన్నారు. రైతులు చెరకు పంటకు ముందుకు రావాలన్నారు. 10ఏళ్ల కాలంగా బీఆర్ఎస్ మాజీ సీఎం కేసీఆర్ కాలయాపన చేశారు తప్ప ఫ్యాక్టరీ ప్రారంభానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఉన్న ఫ్యాక్టరీని పూర్తిగా మూసివేసిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ప్రజలు మంచి వారిని ఎన్నుకుని గెలిపించాలన్నారు. బోధన్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 2కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, గడుడు గంగాధర్, నాగేశ్వర్ రావు, నవీన్, హరికాంత్ చారి, దాము, శరత్ రెడ్డి పాల్గొన్నారు.

● ఉర్దూ ఘర్ అభివృద్ధికి రూ.50లక్షలు

పట్టణంలోని నడిబొడ్డులో ఉన్న ఉర్దూఘర్ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం ఉర్దూ ఘర్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఉర్దూఘర్ ప్రాంతంలో ఇనుప సామాన్లు వేసి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని తక్షణమే వాటిని తొలగించేలా పోలీసులు, మున్సిపల్ యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. ఉర్దూఘర్ అభివృద్ధి 50లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ బాబా బ్యాటరీ, సెక్రెటరీ ఖుర్షిద్ అక్తర్‌తో కమిటీ సభ్యులు, ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, తహసీల్దార్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.



షాదీ ముబారక్ చెక్కులందజేస్తున్న ఎమ్మెల్యే

సాగుకు అనుకూలంగా లేని భూములను గుర్తించండి



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

పెద్దకొడప్‌గల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో సాగుకు అనుకూలంగా లేని భూములను గుర్తించాలని బాన్స్‌వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి వ్యవసాయాధికారులకు సూచించారు. గురు వారం మండల కేంద్రంలో అధికారులతో రైతు భరోసా పథకం అమలుపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో నాలా కన్‌వర్షన్ చేసిన భూములు గుర్తింపుతో పాటు, పౌల్ట్రీఫాంలు, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసిన భూములు, పంచాయితీ కార్యదర్శులు భవన నిర్మాణ కోసం అనుమతి ఇచ్చిన భూములు తదితర వాటిని గుర్తించాలని అధికారులకు సూచించారు. దీంతో పాటుగానే క్రాప్ బుకింగ్ డాటా పరిశీలించాలని సూచించారు. సాగులో ఉన్నా లేకున్న అసైన్డ్ భూములను గుర్తించాలని సూచించారు. అనంతరం తుప్దాల్ గ్రామంలో సాగుకు అనుకూలంగా భూములు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథం, ఆర్ఐ అంజయ్య, వ్యవసాయాధికారి కిషన్, ఏఈఓలు రూప, రాజ్యలక్ష్మీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్ బస్టాండ్‌లో నిద్రపోతున్న నిఘా నేత్రాలు

● పెరుగుతున్న దొంగతనాలు ● పట్టించుకోని అధికారులు

రుద్రూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని నిత్యం పోలీసు అధికారులు చెబుతుంటారు. దోపిడీలను అరి కట్టేందుకు ప్రజాప్రతినిధులు, దాతలు, వ్యాపారులు, గ్రామస్థుల సహాయంతో గతంలో పోలీసు అధికారులు రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. అయితే వాటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో నిఘా నేత్రాలు నిద్ర పోతున్నాయని చెప్ప వచ్చు. నేర నియంత్రణలో కీలకంగా పనిచేసే నిఘా నేత్రాలు ఇప్పుడు మరమ్మతుల దశకు చేరడంతో వాటి గురించి పట్టించు కునే నాథడే కరు వయ్యారు. దీంతో ఎక్కడైనా చోరీలు గానీ, ప్రమాదాలు గానీ జరిగిన ప్పుడు నిందితులను గుర్తించడం సవాల్‌గా మారుతుంది. బస్టాండ్ సమీ పంలోని దుకాణాల్లో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాల పై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది.

● కీలక సమయాల్లో పనిచేయని నిఘా

ఇటీవలే బస్టాండ్ ప్రాంగణంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో, కోటగిరికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన గల వైన్స్ షాపులో, అంగడి బజారులోని కిరణా దుకాణంలో, మూడు రోజుల క్రితమే జేఎస్సీ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన విషయం విధితమే. ఇలా కీలక సమయాల్లో సీసీ కెమెరాలు పనిచేయక పోవడంతో చోరీకి పాల్పడిన వారిని ఎలా పట్టుకుంటారోనని స్థానికులు ప్రశ్నించుకుంటున్నారు.

● స్థానిక పోలీస్ స్టేషన్‌లో పనిచేయని సీసీ ఫుటేజీ

రుద్రూర్ మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల ఫుటేజీ పనిచేయకపోవడంతో ఇసుక, మొరం, కలప వంటి వాటికి రవాణా మార్గం సులువుగా మారింది. బస్టాండ్ ప్రాంగణంలో ఏ ర్పాటు చేసిన సీసీ కెమెరాలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో గల సీసీ ఫుటేజీని అనుసంధానం చేశారు. అటు సీసీ కెమెరాలు, ఇటు సీసీ ఫుటేజీ పనిచేయక పోవడం వల్ల దొంగతనాలు పెరిగిపోతున్నాయి. అదేవిధంగా కొన్ని కేసుల్లో వేగంగా దర్యాప్తు, విచారణ సాగడం లేదు. కీలక సమయాలల్లో సీసీ కెమెరాల్లో నిక్షిప్తంగా కానీ నిందితుల గుర్తింపు కష్టతరంగా మారిందని, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలకు, స్థానిక పోలీస్ సేషన్‌లోని సీసీ ఫుటేజీకి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరారు.



రుద్రూర్ బస్టాండ్‌లో పనిచేయని సీసీ కెమెరాలు

సీసీ కెమెరాలు మరమ్మతులు చేయిస్తాం

● రుద్రూర్ ఎస్సై సాయన్న



రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో పనిచేయని సీసీ కెమెరాలు, సీసీ ఫుటేజీ విషయంపై రుద్రూర్ ఎస్సై సాయన్నకు చరవాణిలో వివరణ కో రగా, ఈదురు గాలులకు సీసీ కెమెరాల వైర్లు ఊడిపోయాయని, త్వర లోనే సీసీ కెమెరాలను, సీసీ ఫుటేజీకి మరమ్మతులు చేయిస్తానని ఎస్సై సాయన్న సమాధాన మిచ్చారు.

బడి బయట పిల్లల గుర్తింపు



బడి బయట పిల్లలను గుర్తిస్తున్న విద్యాశాఖ అధికారులు

నిజాంసాగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలం జడ్పీహెచ్ఎస్ అచ్చంపేట్ కాంప్లెక్స్ పరిధి లోని మాగి హేబిటేషన్ పరిధిలో బడి బయట పల్లలను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సీఆర్‌పీ శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మండల విద్యాధికారి పర్యవేక్షణలో బడి ఈడు పిల్లలు బడి బయట ఉండకుండా బడిలోనే ఉండేలా వారిని గుర్తించి బడిలో చేర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. అందులో భాగంగా గురువారం మాగి గ్రామంలో 9వ తరగతి చదువుతూ మధ్యలో బడి మానివేసిన విద్యార్థిని గుర్తించడం జరిగిందన్నారు. ఆ విద్యార్థినీ సంక్రాంతి సెలవుల అనంతరం స్థానిక నిజాంసాగర్ కస్తూర్బా బాలిక పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని అన్ని హాబిటేషన్‌లో ఈనెల 30వ తేది వరకు కొనసాగుతుందన్నారు. 15 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వరకు విద్యను మాని వేసిన వారికి ప్రత్యేకంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలలో పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యలో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే 5 నుంచి 14 సంవత్సరాల లోపు విద్యార్థులను గుర్తించి స్థానిక పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాగి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం సమీనా బేగం పాల్గొన్నారు.

కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ పాటిల్



కార్యకర్త మృతదేహాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎంపీ పాటిల్

సదాశివనగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కొప్పుల భాస్కర్ రెడ్డి హార్ట్ ఎటాక్‌తో చికిత్స పొందుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో మరణించాడు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, భాస్కర్‌రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయనతో పాటు సెన్సార్‌బోర్డు మెంబర్ రామకృష్ణ, మండల బీజేపీ అధ్యక్షుడు కుంటరామిరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్‌రావు, జిల్లా ఉపాధ్యాక్షుడు విఠల్, ఏలేటిభూమిరెడ్డి, రవి, రమేష్, జయపాల్‌రెడ్డి, బాపురెడ్డి, ధర్మారెడ్డి,జయపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూముల పరిశీలన

సదాశివనగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతు భరోసా విధి విధానాలను ఖరారు చేయడంతో గ్రామాల్లో వ్యవసాయ భూముల పరిశీలన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. గురువారం మండలంలోని అమర్లబండలో తహసీల్దార్ గం గాసాగర్ పర్యవేక్షించారు.

పని బారెడు.. వేతనం మూరెడు

● అరకొర వేతనాలతో గ్రామ పంచాయతీ కారోబార్‌లు ● పర్మినెంట్ చేయాలని కోరినా ప్రభుత్వం నుంచి స్పందన కరువు

ఆర్మూర్‌రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పని చేసే కారోబార్‌లు అరకొర వేతనాలతో బతుకుబండి నెట్టుకొస్తున్నారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీలో పని చేసే ఉద్యోగులందరికి 51 జీవో ప్రకారం రూ.9500 వేతనం ఇవ్వాలని నిర్ణయించింది. అప్పటి నంచి అదే వేతనంతో పనిచేస్తూ వస్తున్నారు. కారోబార్‌లు స్థానికంగా ఉండడంతో గ్రామాల్లో ప్రజలకు ఏ అవసరం వచ్చిన వారికి అందుబాటులో ఉండేది, పని చేసి పెట్టేది కారోబార్‌లే. ఎన్నో ఏళ్లుగా జీపీలలో పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను పర్మినెంట్ చేయడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను పంచాయతీ శాఖ మంత్రి సీతక్కకు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్‌కు విన్నవించినప్పటికీ ఇంత వరకు తమ సమస్యలు పరిష్కారం కాలేదని మదన పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో గ్రామాలలో ఇంటి పన్నుల వసూళ్లు, పారిశుధ్యం, హరితహారం, తాగునీటి సరఫరా, పైప్‌లైన్ లీకేజీలు, మరమ్మత్తులు విద్యుత్ మోటర్ల నిర్వహణ, వీదిదీపాల నిర్వహణతో పాటు పలు పనులు వీరే చేపడుతున్నారు. పని ఎక్కువగా ఉన్నప్పటికీ వేతనం తక్కువగా వస్తుండడంతో ఇబ్బందులు తప్పడంలేదని వారు వాపోతున్నారు.



చిట్టాపూర్ గ్రామంలో సర్వే చేస్తున్న కారోబార్

స్పెషల్ కేటగిరీ హోదా ఇవ్వాలి

గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కారోబార్‌లకు స్పెషల్ కేటగిరి హోదా ఇచ్చి అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని వారు కొంతకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నెలకు రూ.9500 చాలిచాలని వేతనంతో కుటుంబాలను వెల్లదీస్తున్నామని, తమ కష్టానికి తగిన ప్రతిఫలం రావడం లేదని వారు వాపోతున్నారు. పనిక తగిన వేతనంగా ప్రభుత్వం తమకు కనీస వేతనం రూ.23వేలు అందజేస్తూ ప్రభుత్వమే నేరుగా తమ ఖాతాల్లో జమ చేయాలని అభిప్రాయపడుతున్నారు.

ఎంపీడబ్ల్యుఎస్ నుంచి కారోబార్‌లను మినహాయించాలి

గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులందరినీ మల్టీ పర్పస్ వర్కర్స్ (ఎంపీడబ్ల్యుఎస్)లుగా గుర్తించింది. ఇలా ఉండగా ఎంపీడబ్ల్యుఎస్ నుంచి తమను మినహాయించాలని కారోబార్‌లు గత కొంత కాలంగా ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నారు. కారోబార్‌లతో పాటు మల్టిపర్పస్ వర్కర్‌లందరికి గ్రామ పంచాయతీ సాధారణ నిధుల నుంచి వేతనాలు ఇస్తుండడంతో కొన్ని సార్లు పంచాయతీల్లో నిధులు లేక సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వేతనాలను ప్రస్తుతం జీపీ జనరల్ ఫండ్ నుంచి చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల మల్టిపర్పస్ వర్కర్‌ల డాటాను తీసుకుంది. వారి వేతనాలను వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేస్తే గ్రామపంచాయతీలపై ఆర్థికభారం తగ్గుతుంది.



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కారోబార్‌లు

గ్రామాలలో అహర్నిశలు పనిచేస్తున్న తమకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్‌లు కోరుతున్నారు.

పర్మినెంట్ చేయాలి

● శేఖర్, ఆర్మూర్ మండల కారోబార్‌ల సంఘం అధ్యక్షుడు



గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కారోబార్‌లను పర్మినెంట్ చేయాలి. ఎంపీడబ్ల్యుఎస్ నుంచి మినహాయించి అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించి ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రభుత్వం రూ.23వేల వేతనం అందజేసి ప్రభుత్వమే నేరుగా తమ ఖాతాలో వేతనాలు వేయాలి. ఇతర ఉద్యోగుల మాదిరిగా తమకు అన్ని సౌకర్యాలు కల్పించాలి.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పీవోడబ్ల్యూ నాయకులు

మహిళా సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

సుభాష్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నగరంలోని కోటగల్లిలో మహిళల కోసం పలు రకాల పోటీలను నిర్వహించారు. మ్యూజికల్ చైర్, బీడీలు చుట్టేపోటీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన 12మంది విజేతలకు ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు గోదావరి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ పోటీలు మానసికంగా, శారీరకంగా ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు నర్సక్క, డి.పావణి, అనిత, వాణి, వనజ, బుజ్జి, వర, స్వరూప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: సంక్రాంతి సందర్భంగా గురువారం మండల కేంద్రం లోగల ఘన్‌పూర్‌లో పీవోడబ్ల్యూ, పీవైఎల్ సంఘాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పౌరహక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ హాజరై మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆలోచనదోరి మారుతుందని వారిలో ఉన్న కల బయటకు రావడం జరుగుతుందని అన్నారు. శరీరం ధృడంగా మారుతుందని తద్వారా సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఎంతగానో కృషి చేయవచ్చని అన్నారు. అనంతరం పోటీలో పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకన్న, టీయూసీఐ జిల్లా నాయకులు మురళి, కిషన్, శ్రీనివాస్, గంగాధర్, మోహన్, లలిత, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

'చలో కొత్తగూడెం' పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం జనవరి 18న చలో కొత్తగూడెం ఐఎఫ్‌టీయూ విలీన సభను విజయవంతం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికులకు చేయూత పథకం కింద 4016 రూపాయలు చేయూత పథకం కింద ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఈ సమావేశంలో యాదమ్మ, గంగమ్మ, స్వప్న, లలిత, సుప్రియ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

22, 29 తేదీల్లో సదరం క్యాంప్‌లు

నిజామాబాద్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ జారీ చేసేందుకు ఈనెల 22, 29 తేదీలలో సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ సాయాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సదరం ఫ్రెష్, టెంపరరీ స్లాట్ ఓపెన్ చేయడం జరిగిందని ఇదివరకే స్లాట్ బుక్ చేసుకొని వెయిటింగ్ లిస్ట్ పొందిన వారికి మీసేవా నందు ఎంట్రీ చేయించిన మొబైల్ నెంబర్‌కు స్లాట్ బుక్ అయి సదరం స్లాట్ బుక్ తేదీ, స్థల వివరాలు ఎస్ఎంఎస్ ద్వారా పంపడం జరుగుతుందని ఎస్ఎంఎస్‌లో తెలియజేయబడిన తేదీలలో మాత్రమే సదరం క్యాంపులకు దివ్యాంగులు హాజరుకావాలన్నారు. స్లాట్ బుక్ చేసుకున్న రశీదుతో పాటు మీసేవలో ఇచ్చిన పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ, ఇదివరకు ప్రభుత్వం లేదా ఇతర ఆసుపత్రిలో చూపించుకున్న మెడికల్ రిపోర్టులు, శారీరక వికలత్వం కలిగిన వారు ఎక్స్‌రే, స్కానింగ్, పక్షపాతం వచ్చిన వారు ఎంఆర్‌ఐ, సిటీస్కాన్ రిపోర్టులు, వినికిడి వికలత్వం కలిగిన వారు బేరా టెస్ట్ రిపోర్టులను తీసుకొని రావాలని తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు

మోపాల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్‌లో బుధవారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా డ్రంకెన్ డ్రైవ్‌లో పది మంది పట్టుపడగా అందులో ముగ్గురికి గురువారం ఉదయం జైలు శిక్ష విధించినట్లు రూరల్ ఎస్సై ఆరీఫ్ తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుతీనగర్‌కు చెందిన ప్రకాశ్‌కు రెండు రోజులు, గౌతంనగర్‌కు చెందిన భూమయ్యకు రెండు రోజులు, ఆదర్శనగర్‌కు చెందిన దయాకర్‌కు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై ఆరీఫ్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై ఆరీఫ్ హెచ్చరించారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన 18మందికి..

ఖిల్లా, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పోలీసు డివిజన్ పరిధిలోని వాహనాలను తనిఖీ చేయగా మొత్తం 18మంది మద్యం తాగి వాహనాలు నడిపినట్లు గుర్తించారు. వీరిని కోర్టు ఎదుట హాజరుపర్చగా స్పెషల్ జుడీషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహన్‌బేగం ఒక్కొక్కరికి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజవెంకటరెడ్డి తెలిపారు. నగరంలోని రెండవ టౌన్ పోలీసు స్టేషన్‌లో నాగారంకు చెందిన అసద్‌అహ్మద్, టౌన్-6పరిధిలో సిర్పూర్ గ్రామానికి చెందిన భూమయ్య, మాక్లూర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒడ్యాట్‌పల్లి గ్రామానికి చెందిన నిమ్మలచిన్న ఒడ్డెన్న, భైంసా మండలం పిప్రిగ్రామానికి చెందిన చాచేవార్‌ప్రదీప్‌కు, మోపాల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఠాణాకుర్దు గ్రామానికి చెందిన సిహెచ్.స్వామి గౌడ్, నిజామాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో మారుతినగర్‌కు చెందిన ప్రకాష్‌నారయణ్, నిజామాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో గౌతంనగర్‌కు చెందిన ఎం.భూమయ్య, జక్రాన్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో మోపాల్ మండలానికి చెందిన ఇందూరు నాగరాజు, సిరికొండ పోలీసు స్టేషన్ పరిధిలో బండి విజయ్, ఎండ్ల రాఖేష్, దుబ్బాకరాజ్‌కుమార్, అల్లెపు రమేష్, బందెల ధర్మపురి, నాయుడి సాయి, సుంకవక్క నర్సయ్య, బదాల భాస్కర్‌లకు జైలు శిక్ష అమలు చేసినట్లు తెలిపారు. వీరిలో కొందరికి రెండు రోజులు జైలు శిక్ష విధించగా మరి కొందరికి ఒకరోజు జైలు శిక్షను అమలు చేసినట్లు చెప్పారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

నిజామాబాద్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో వాహనదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్లు రాహుల్‌కుమార్, కిరణ్‌కుమార్, నిర్మలలు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై వివరించారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలని హెల్మెట్ తప్పక ధరించాలని తెలియజేశారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని, సీట్‌బెల్ట్ ఖచ్చితంగా ధరించాలని వారు వాహనదారులకు సూచించారు.



రోడ్డు భద్రత వారోత్సవంపై అవగాహన కల్పిస్తున్న మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ రాహుల్

ఘన్‌పూర్‌లో..

డిచ్‌పల్లి: జిల్లాలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా డిచ్‌పల్లి పోలీసులు ఘన్‌పూర్‌లో గురువారం గ్రామస్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనలు నడపడం వల్ల ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని పోలీసులు సూచించారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

బీడీ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

సుభాష్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఈనెల 30, 31 తేదీలలో కోరుట్ల పట్టణంలో జరిగే బీడీ ఫెడరేషన్ రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఓమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో గురువారం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ.. బీడీ కార్మికుల సంక్షేమం కోసం గత యాభై సంవత్సరాలుగా నిరంతరం పోరాడుతూ కార్మిక చట్టాలను సాధించిన ఏకైక ఫెడరేషన్ ఏఐటీయుసీకి సంబంధించిన బీడీ వర్కర్స్ ఫెడరేషన్ అని అన్నారు. రెండవ మహాసభలను బీడీ కార్మికులకు, టేకేదార్లు, బట్టికార్మికులు, గుమస్తాలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ మహాసభల్లో బీడీ పరిశ్రమపై జీఎస్టీని ఎత్తివేయాలని, నెల రోజుల్లో 26 రోజుల నాణ్యమైన తునికాకు, తంబాకు వేయాలని, ఈపీఎఫ్ ద్వారా రాజీనామా చేసిన కార్మికులకు కనీస పెన్షన్ 6వేలు అమలు చేయాలని, వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలనే అంశాలపై చర్చించనున్నామని. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి భానుచందర్, చక్రపాణి, మహేష్, మల్లుబాయి, సబేనాబేగం, తస్రీమాబేగం, తదితరులు పాల్గొన్నారు.

'వేయి గొంతుకలు-లక్ష డప్పులు' రథయాత్ర ప్రారంభం



రథయాత్రలో మాట్లాడుతున్న నాయకులు

సుభాష్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వెయ్యి గొంతుకలు-లక్ష డబ్బులు రథయాత్రను మచ్చ దేవేందర్, అందె భాస్కర్ గురువారం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పులాంగ్ చౌరస్తా నుంచి రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రథయాత్ర ఉమ్మడి జిల్లాలోని 58మండలాలు తిరిగి మాదిగలను సమాజాన్ని చైతన్యం చేస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతుకలు-లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రథయాత్రలో జిల్లా ఇన్‌చార్జి ఇజం వెంకటస్వామి, మాదిగ కళామండలి జిల్లా అధ్యక్షులు మహేందర్, డప్పు సంతోష్, రాంపూర్ సాయి, భూమేష్, నవీన్, చిట్టిబాబు, దృశ్యంత్, కనకప్రమోద్, సరికెల పోశెట్టి, మైలారం బాలు, మంద ప్రభాకర్, తెడ్డు గంగారాం తదితరులు పాల్గొన్నారు.

చైన్‌స్నాచర్ల అరెస్టు

ఖిల్లా, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని మూడో టౌన్ పోలీసులు చైన్‌స్నాచర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. ఈనెల 4న గౌతంనగర్‌కు చెందిన సాయి, కిర్తిరాజ్‌లు గౌతంనగర్‌లో చైన్‌స్నాచింగ్‌కు పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ మొదలు పెట్టినట్లు తెలిపారు. పూర్తి ఆధారాలతో అనుమానంపై సాయి, కిర్తిరాజ్‌లను అదుపులోకి తీసుకుని విచారణ చేయగ వారు నేరం అంగీకరించారన్నారు. దీంతో వారిపై కైసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. వీరు గతంలో కూడా అనేక దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని ఎస్సై తెలిపారు.



పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

ఖిల్లా, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని తహఫుజ్ ఏ నబువత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులను ట్రస్ట్ అధ్యక్షుడు ముఫ్తీసయీద్ అక్బర్ పంపిణీ చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన పలువురు వితంతువులు, వికలాంగులను గుర్తించి వారికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. పేదల కోసం తమ ట్రస్ట్ పని చేస్తుందని అధ్యక్షుడు ముఫ్తీ సయీద్ అక్బర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు మౌలాన సయ్యద్ ఇమాదుద్దీన్, హాఫీజ్ ముజీబ్ అహ్మద్‌ఖాన్, అజహరుద్దీన్, హఫీజ్ జఫర్, మౌలాన మహమూద్, అబ్దుల్ హయ్‌రాహిల్ తదితరులు పాల్గొన్నారు.

మినిమం వేజేస్ అడ్వైజరీ బోర్డును పునర్నిర్మించాలి

● టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు



మాట్లాడుతున్న టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ

సుభాష్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మినిమమ్ వేజేస్ అడ్వైజరీ బోర్డును పునర్నిర్మించాలని టీయూసీఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనమాల కృష్ణ, సూర్యంలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని టీయూసీఐ జిల్లా కార్యాలయంలో గురువారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక వర్గానికి అందుతున్న వేతనాలతో కార్మిక జీవనం కష్టంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మినిమమ్ వేజేస్ అడ్వయిజరీ బోర్డును అన్ని కార్మిక సంఘాల ప్రాతినిధ్యంతో భర్తీ చేయాల్సింది పోయి కేవలం ప్రభుత్వ అనుకూల సంఘానికే ప్రాతినిధ్యం ఇవ్వడం కార్మికులకు ద్రోహం చేయడమే అవుతుందన్నారు. అసంఘటిత రంగాలైన ఆటో, మోటార్, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం కార్మిక అనుకూల చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలను తీసుకొస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమదోపిడీకి పాల్పడుతుందన్నారు. అన్నిరంగాల కార్మికులకు శాస్త్రీయంగా వేతనాలను నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. నిజ జీవితాలకు సరిపడా కనీస వేతనాలు సామాజిక భద్రత, పనిగంటల తగ్గింపుకై కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు రెగ్యులరైజేషన్ కోసం ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో టీయుసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్, జిల్లా అధ్యక్షుడు ముత్తన్న, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, వెంకన్న, సహాయ కార్యదర్శి మల్లేష్, నాయకులు రవి, కిషన్, సత్తెక్క, లక్ష్మణ్, మురళీ, సాయరెడ్డి, కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో గందరగోళం!

(ఐదో పేజీ తరువాయి)

అధికారి దుర్గాప్రసాద్ నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గ్లోబల్ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన నియామకాలను రద్దు చేశారు. రాజు అనే వ్యక్తి గ్లోబల్ ఫౌండేషన్ పేరుతో నకిలీ ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకుల నుంచి దాదాపు 20లక్షల వరకు వసూలు చేయగా ఆ విషయంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటికీ ఆ విచారణపై ఎలాంటి సమాచారం లేదు. గ్లోబల్ ఫౌండేషన్ అనుమతి రద్దు చేశారు. అక్రమ నియామకాల విషయంలో విద్యాశాఖ కార్యాలయంలో ఉన్న వ్యక్తులపై విచారణ చేయాల్సి ఉండగా గత డీఈవో బదిలీ కాగా కొత్తగా వచ్చిన డీఈవో ఆ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఓ సీనియర్ అసిస్టెంట్ మూడు నెలలు సెలవులో ఉన్నప్పటికీ అతనికి జీతం మంజూరు చేయడం విమర్శలకు తావిస్తుంది. సెలవులో ఉన్న ఉద్యోగికి జీతం ఇచ్చిన ఘటనపై విద్యాశాఖ అధికారి ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాలో సర్వే షురూ..

(ఐదో పేజీ తరువాయి)

విస్తరణ అధికారి, రెవెన్యూ శాఖకు సంబంధించిన ఆర్ఐ, డిప్యూటీ తహసీల్దార్ల ఆధ్వర్యంలో ఈ సర్వేను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం వివరాలను తీసుకుంటున్నారు. గ్రామాల్లో పంటలు పండించే భూములను మొదట సర్వే నెంబర్ ఆధారంగా గుర్తిస్తున్నారు. పంటలు పండని భూములకు సంబంధించిన వివరాలను నమోదు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ భూములను పరిశీలిస్తున్నారు. ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాల కింద భూములను అందించింది. ఈ భూముల్లో కొంత మంది సాగు చేసుకుంటుండగా మరికొన్ని భూములు ఇళ్ల స్థలాలుగా మారాయి. కొన్ని భూముల్లో రోడ్లు వచ్చాయి. కొన్ని భూములు కాలనీగా మారాయి. మరికొన్ని భూముల్లో వెంచర్లు వెలిశాయి. వీటితో పాటు గుట్టలు, మైనింగ్ కోసం తవ్వే భూములు ఉన్నాయి. మట్టి, మొరం కోసం వినియోగిస్తున్న భూములను కూడా గుర్తిస్తున్నారు. ఇవి సాగుకు యోగ్యం కాని భూములుగా నమోదు చేస్తున్నారు. ప్రతీ గ్రామం పరిధిలో రోడ్లకు పోయిన భూములను కూడా గుర్తిస్తూ వాటిని కూడా నమోదు చేస్తున్నారు. గుట్టలు ఉంటే ఎంత మొత్తంలో ఉన్నాయి అనే వివరాలు కూడా నమోదు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం వివిధ పథకాల కోసం సేకరించిన భూముల వివరాలను కూడా తీసుకుంటూ నమోదు చేస్తున్నారు. ఈనెల 20 వరకు వివరాలను తీసుకోనున్నారు. పంచాయతీల పరిధిలో ఈనెల 21 నుంచి గ్రామ సభలు నిర్వహించి నిర్ణయం తీసుకోనున్నారు. ఈ వివరాల ఆధారంగానే రైతులకు రైతుభరోసాను పంపిణీ చేయనున్నారు. సీజన్‌లో ఎకరాకు రూ.6వేల చొప్పున ఇవ్వనున్నారు. ఈ సర్వేను మండల స్థాయిలో వ్యవసాయ అధికారితో పాటు తహసీల్దార్లు పర్యవేక్షిస్తున్నారు. మండల స్థాయిలో సర్వేను పూర్తయిన తర్వాత శాఖల అధికారులు పూర్తి నివేదికను పంపించనున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి వల్లే పసుపు బోర్డు

(ఐదో పేజీ తరువాయి)

సిలిండర్, రూ.2లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచామన్నారు. మరో నాలుగు సంక్షేమ పథకాలను ఈనెల 26 నుంచి అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు రైతుభరోసా రెండు విడతలుగా రూ.12వేలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఈ నెల 26 నుంచి ప్రారంభిస్తున్నామని ఇప్పటికే గ్రామాల్లో సర్వే చేస్తున్నామన్నారు. ఈనెల 20 నుంచి గ్రామాలల్లో లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా చేస్తున్నామన్నారు. రైతుభరోసాపై మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ ఫార్ములా-1 కేసులో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఎమ్మెల్సీ కవితకు ఇప్పుడు బీసీలు గుర్తుకు రావడం సిగ్గుచేటన్నారు. అధికారంలో ఉండగా బీసీలను పట్టించుకోలేదన్నారు. నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే పార్టీ ప్రసిడెంట్‌గా లేదా ప్రతిపక్ష నేతగా బీఆర్ఎస్ బీసీలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, మునిపల్లి సాయరెడ్డి, బాగారెడ్డి, బొబ్బిలి రామకృష్ణ, విపుల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూపీపీటీ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

డిచ్‌పల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు, తెలంగాణ (ఆర్‌యూపీపీటీ) రాష్ట్ర ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు జమీలుల్లా, ప్రధాన కార్యదర్శి క్రాంతికృష్ణ తెలిపారు. ఈ ఎన్నికలల్లో నిజామాబాద్ జిల్లా నుంచి రాష్ట్ర కార్యవర్గంలో నియామకమైనట్లు తెలిపారు. 2025-27 వరకు ఈ కార్యవర్గం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర సహ అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, అదనపు ప్రధాన కార్యదర్శి గంట్యాల ప్రసాద్, ఉపాధ్యక్షురాలు అరుణోదయ, కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి మక్బూల్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు అబ్దుల్ వకీల్‌లు ఉన్నారు.

విప్లవోద్యమ నిర్మాణంలో యువత పాత్ర కీలకమైనది : సీపీఐ (ఎంఎల్)

సిరికొండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): విప్లవోద్యమ నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకమైనదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ప్రభాకర్ అన్నారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో అమరవీరుల స్మారకార్థం రెండు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో యువతరం మత్తు పదర్థాలకు, మతంలో పడి సమాజం పట్ల బాధ్యతలను విస్మరిస్తున్నారన్నారు. ఒక వైపు నిరుద్యోగం, అధిక ధరలు నిత్యం పెరిగిపోతుంటే యువతరం ఏమాత్రం స్పందించడం లేదన్నారు. యువకులు పోరాటాల్లో మమేకమై సమాజ మార్పు కోసం నడుంబిగించాలని ఆయన కోరారు. ప్రభుత్వాలు మద్యాన్ని విచ్చలవిడిగా పెంచి నేటి యువతను మరుగుజ్జులను తయారు చేస్తున్నాయని ఆయన అన్నారు. దోపిడీ సమాజం అంతం కోసం నేటి యువతరం పెద్దఎత్తున పోరాటాలను చేయాలని ఆయన కోరారు. అనంతరం క్రీడా విజేతలు ముషీర్‌నగర్, చీమన్‌పల్లి, తదితరులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవరాం రామకృష్ణ, ఆర్.రమేష్, దామోదర్, గోదావరి, ఈ. రమేష్, లింబాద్రి, సాయరెడ్డి, అనీష్, కిషోర్, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డయల్ 100 కాల్‌ను దుర్వినియోగం చేసిన ఇద్దరికి జైలు

సిరికొండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): డయల్ 100కు కాల్ చేసి విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసిన మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దత్తు గంగాధర్ రెండు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పును ఇచ్చారని ఎస్సై రామ్ తెలిపారు. సిరికొండ గ్రామానికి చెందిన బండి అశోక్, బంది మహేష్ డయాల్ 100కు అనవసరంగా కాల్ చేసి పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు గాను వారిద్దరికి మేజిస్ట్రేట్ జైలు శిక్ష విధించారని తెలిపారు. అంతే కాకుండా డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన బండి విజయ్, రాకేష్, రాజ్‌కుమార్, రమేష్, ధర్మపురి, సాయి, నర్సయ్య, భాస్కర్‌లను ఆర్మూర్ మేజిస్ట్రేట్ రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించారని ఎస్సై ఎల్.రామ్ తెలిపారు.

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.160	రూ.255	రూ. 275
వెన్‌కాబ్(కిలో)	రూ.165	రూ.260	రూ. 280



బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.80700	రూ.74400	రూ.955

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : సంక్రాంతికి వస్తున్నాం (10.00, 1.05, 4.10, 7.15, 10.20)
స్క్రీన్-2 : డాకు మహారాజ్ (10.10, 1.20, 4.30, 7.40, 10.50)
స్క్రీన్-3 : గేమ్ చేంజర్ (11.50, 3.20, 6.50, 10.20)
స్క్రీన్-4 : పుష్ప-2 (10.25, 6.00, 10.05)
: గేమ్ చేంజర్ (2.30)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : సంక్రాంతికి వస్తున్నాం (11.00, 1.40, 4.30, 7.30, 10.20)
స్క్రీన్-2 : గేమ్ చేంజర్ (1.10, 4.30, 7.35, 10.35)
స్క్రీన్-3 : డాకు మహారాజ్ (11.00, 7.35, 10.30)

దేవి : డాకు మహారాజ్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : గేమ్ చేంజర్ (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : సంక్రాంతికి వస్తున్నాం (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : గేమ్ చేంజర్ (11.30, 2.30, 6.30, 9.30)



- నిజామాబాద్ అర్బన్